RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 పేజీలు : 6 శుక్రవారం 16 ఆగస్టు 2024

Digital Edition

# హరీష్ రావుకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్

**మన సాక్షి గొంతుక డెస్క్**

తెలంగాణ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు మరోసారి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరోసారి సవాల్ విసిరారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశామని.. చీము, నెత్తురు ఉంటే హరీష్ రాజీనామా ఖమ్మం జిల్లా వైరా బహిరంగసభలో ఛాలెంజ్ చేశారు. రాజీనామా చేస్తే సరే.. లేకుంటే ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమండ్ చేశారు. అంతేకాదు.. 'హరీశ్రరావు రాజీనామా చెయ్యి.. మళ్లీ ఎలా గెలుస్తావో చూస్తా. సిద్దిపేటలో హరీష్ను ఓడించే బాధ్యత నాది. బీఆర్ఎస్ పార్టీ బతుకు బస్టాండ్ అయ్యింది. బీఆర్ఎస్ను బంగాళాఖాతంలో కలుపుతాం' అని ఈ సభావేదికగా రేవంత్ మరో ఛాలెంజ్ చేశారు.



# ఎర్రకోట పై జెండా

## ఎగురవేసిన ప్రధాని నరేంద్ర మోడీ

**ప్రజా గొంతుక డెస్క్ న్యూ ఢిల్లీ:**

ఎర్రకోటపై స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.సాయుధ బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించిన ప్రధాని నరేంద్ర మోడీ ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగురవేసారు.అనంతరం ప్రధాని జాతిని ఉద్దేశించి ప్రసంగించారు.భారత ప్రస్థానం ప్రపంచానికే స్ఫూర్తిదాయకం. 2047 వికసిత్ భారత్ లక్ష్యంగా అభివృద్ధి పథంలో వెళ్తున్నాం. 40 కోట్ల మంది స్వాతంత్ర్యాన్ని సాధిస్తే ఇప్పుడు 140 కోట్ల మంది ఎంతైనా సాధించవచ్చు.గొప్ప లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు



# స్కిల్ యూనివర్సిటీ చైర్‌పర్సన్‌గా ఆనంద్ మహీంద్రా

## కో-చైర్మన్‌గా శ్రీనిరాజు..ప్రభుత్వ ఉత్తర్వులు జారీ



**మన సాక్షి గొంతుక డెస్క్**

ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ" బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్‌పర్సన్‌గా ప్రముఖ పారిశ్రామిక వేత్త, మహీంద్రా గ్రూపు సంస్థల చైర్మన్ ఆనంద్ మహీంద్రా గారు నియమితులయ్యారు.ప్రముఖ విద్యా వేత్త శ్రీనివాస సి.రాజు గారు ఈ యూనివర్సిటీకి బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సభ్యుడిగా, కో-చైర్మన్ హెూదాలో నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరు ఏడాది పాటు పదవిలో కొనసాగుతారని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.ఆనంద్ మహీంద్రా అటోమొబైల్, ఏయిరోస్పేస్, డిఫెన్స్, ఎనర్జీ, ఐటీ వంటి రంగాల్లో ప్రఖ్యాతిగాంచిన మహీంద్రా గ్రూపు సంస్థలకు చైర్మన్‌గా ఉన్నారు. హార్వర్డ్ బిజినెస్ స్కూల్ (ఆసియా-ఫసిఫిక్ అడ్వయిజరీ బోర్డు), హార్వర్డ్ గ్లోబల్ అడ్వయిజరీ కౌన్సిల్ అడ్వయిజరీ కమిటీ, ఆసియా బిజినెస్ కౌన్సిల్ వంటి అనేక ప్రతిష్టాత్మక సంస్థలకు సభ్యుడిగా ఉన్నారు. పద్మభూషణ్ తో పాటు ఆయన అనేక అవార్డులు అందుకున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవలి కాలంలోనే ఆనంద్ మహీంద్రా గారితో సమావేశమైన సందర్భంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, లక్ష్యాలను వివరించి దానికి చైర్‌పర్సన్ గా కొనసాగాలను కోరిన విషయం తెలిసిందే. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో స్కిల్ ఇండియా యూనివర్సిటీని ఏర్పాటు చేస్తూ ఇటీవలే అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందింది.

# సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు ను ప్రారంభించిన ముఖ్యమంత్రి

**మన సాక్షి గొంతుక డెస్క్**



రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు అన్నింటినీ త్వరితగతిన పూర్తిచేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రతిష్టాత్మక సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టును సీఎం ప్రజలకు అంకితం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం పూసుగూడెంలో సీతారామ ప్రాజెక్టు రెండో పంప్ హౌజ్ ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం సీతారామ ప్రాజెక్టు పైలాన్ ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.ఖమ్మం జిల్లాలో సీతారామ ఎత్తిపోతల సహా ప్రాజెక్టులకు నిధులు కేటాయించడంతో ఇతర జిల్లాల నుంచి కూడా ప్రాజెక్టుల పూర్తికి ఒత్తిడి పెరిగిందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అన్ని జిల్లాల్లోని రైతులకు న్యాయం జరిగేలా రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో వేగంగా పూర్తిచేస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# దేశ భక్తి పెంపొదించడమే లక్ష్యం

**మన సాక్షి గొంతుక డెస్క్**



ఏపీలో నూతనంగా అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. 78వ స్వాతంత్ర్య కాకినాడ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జాతీయ జెండాను ఎగురవేశారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియంతృత్య పోకడలు, జాతీ సంపదను దోచుకోవడం, ప్రజలను నిర్లక్ష్యం చేసిన పాలకులకు ప్రజలు ఎప్పుడూ బుద్ధి చెబుతారని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడానికి ప్రభుత్వం షణ్ముఖ వ్యూహంతో ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 28 రకాల సామాజిక పెన్షన్లు అందిస్తు అండగా నిలుస్తుందని తెలిపారు.పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరుతో అమలు చేస్తుందని అన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి మూడంచెల విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. పంచాయతీలను ఆర్థికంగా బలోపేతం చేయడం, సర్పంచులకు అధికారాలు, సాతంత్ర్య, గణ దినోత్సవా వేడుకల నిర్వహణకు నిధుల పెంచడం లాంటి కార్యక్రమాలు ప్రారంభించామని స్పష్టం చేశారు. దేశ భక్తి పెంపొందించే విధంగా మైనర్ పంచాయతీలకు పది వేలు, మేజర్ పంచాయతీకు రూ. 25 వేలు అందిస్తున్నామని వివరించారు.

# రూ.2లక్షల రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకున్నాం

## ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి చూపిస్తాం

## వైరా బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**మన సాక్షి గొంతుక డెస్క్**

దేశచరిత్రలోనే తొలిసారి రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణ ప్రజాప్రభుత్వానికే దక్కిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

రూ.2లక్షల రుణమాఫీ కోసం మొత్తం రూ.31వేల కోట్లు వెచ్చిస్తున్నామని, తద్వారా వరంగల్ డిక్లరేషన్ లో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని చెప్పారు.

'సాగుకు జీవం.. రైతుకు ఊతం' పేరుతో ఖమ్మం జిల్లా వైరాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు.

ప్రజాప్రభుత్వం అజెండాలో వ్యవసాయరంగానికి ప్రాధాన్యత ఉందని, ఒకవైపు రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తూ, మరోవైపు రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులను కూడా శరవేగంగా నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. "ఖమ్మం జిల్లాలో సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టును ఈరోజే జాతికి అంకితం చేసుకున్నాం. ఏడాది తిరిగేలోపే ఆ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుంది" అని ముఖ్యమంత్రి తెలిపారు.అటు ప్రాజెక్టుల నిర్మాణం, ఇటు రుణమాఫీ ప్రక్రియ పూర్తితో తెలంగాణ రైతన్నల ఇంట పండుగ వాతావరణం నెలకొందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రుణమాఫీ ప్రక్రియలో సాంకేతిక కారణాలతో రైతులకు ఏవైనా ఇబ్బందులు వస్తే వ్యవసాయ శాఖ పరిష్కరిస్తుందని చెప్పారు.

కాంగ్రెస్ పార్టీ మాటిస్తే అది శిలాశాసనం లాంటిదని, ఆరు గ్యారంటీలతోపాటు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకొని తీరుతామని సీఎం స్పష్టం చేశారు.

ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ అసాధ్యం అని, ఒకవేళ కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తే పదవులకు రాజీనామాలు చేస్తామన్న ప్రతిపక్ష నేతలు ఇప్పటికైనా తప్పు తెలుసుకొని తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని ముఖ్యమంత్రి సూచించారు.సాగుకు జీవం - రైతుకు ఊతం బహిరంగ సభలో ముఖ్యమంత్రితోపాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు, మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు, ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు, పలువురు ఎంపీలు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏపీలో 'అన్న క్యాంటీన్' ప్రారంభం



**మన సాక్షి గొంతుక డెస్క్**

ఏపీలో 'అన్న క్యాంటీన్' మళ్లీ ప్రారంభమైంది. రాష్ట్రంలో మొదటిగా కృష్ణా జిల్లా గుడివాడలో సీఎం చంద్రబాబు దీన్ని ప్రారంభించారు. అనంతరం పలువురికి సీఎం స్వయంగా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. సీఎం దంపతులు, పలువురు ప్రజాప్రతినిధులు అక్కడే భోజనం చేశారు. పేదలతో చంద్రబాబు మాట్లాడి వారిస సమస్యలను తెలుసుకున్నారు. శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా క్యాంటీన్లు ప్రజలకు పూర్తిగా అందుబాటులోకి రానున్నాయి. మిగతా ప్రాంతాల్లో శుక్రవారం మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు ప్రారంభించనున్నారు.2014-2019 మధ్య తెదేపా ప్రభుత్వ హయాంలో నిర్వహించిన అన్న క్యాంటీన్లను గత వైకాపా ప్రభుత్వం మూసివేసి నిరుపేదలను రోడ్డున పడేసింది. అధికారంలోకి వచ్చాక తిరిగి అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకొస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఎన్డీయే ప్రభుత్వం తాజాగా ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంది.పేదోడికి మళ్లీ పట్టెడన్నం అందిస్తోంది. 203 క్యాంటీన్లు ఒకేసారి ప్రారంభించాలని మొదట భావించినా భవన నిర్మాణ పనులు పూర్తి కానందున తొలి విడతలో 100 క్యాంటీన్లు ప్రారంభిస్తున్నారు. రెండు, మూడు విడతల్లో మిగిలిన క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకురానున్నారు.

# పోచమ్మ బస్తీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

### జాతీయ జెండా ఎగురవేసిన యువ నాయకులు తోకల మురళీకృష్ణ

**మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో**



శంషాబాద్ :78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శంషాబాద్ మున్సిపాలిటీ లోని పోచమ్మ బస్తీ లో, కమ్యూనిటీ హాల్ దగ్గర యువ నాయకులు తోకల మురళీకృష్ణ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి,జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా మురళి కృష్ణ ఆయన మాట్లాడుతూ,,ఎందరో మహానుబావుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు.దేశానికి త్యాగమూర్తుల చేసిన సేవలు,త్యాగాలు మరువలేనివన్నారు.ఈ వేడుకలలొ, అంగన్వాడీ టీచర్ పల్లవి,లక్ష్మి, మద్దెల యాదమ్మ,తాటి ప్రభాకర్, మాలి రాజు,ప్రవీణ్, తోకల.శశిధర్ తోకల వినోద్ కుమార్,తోకల వేణు,శీలం వివేకానంద,శీలం శ్రీను వాస్,శివారెడ్డి,రాము,మునిసిపాలిటీ రవి,శత్తి, మల్కాజ్గిరి రవితేజ, అబ్బు,సేవెళ్ళ అనిల్,తదితరులు పాల్గొన్నారు.

### ఇంటిపై కుటుంబ సభ్యులతో జాతీయ జెండాను ఆవిష్కరించిన

## బీజేవైఎం నాయకులు మేకల ఆనంద్ ముదిరాజ్

**మన సాక్షి గొంతుక /ఆగస్టు 15(రంగా రెడ్డి జిల్లా బ్యూరో**





భారత ప్రధాని నరేంద్ర మోదీ,బిజెపి జాతీయ అధ్యక్షులు జె పి.నడ్డా ఈనెల 13వ తేదీ నుండి ఆగస్టు 15వ తేదీ వరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం పిలుపులో భాగంగా 78వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా శంషాబాద్ మున్సిపాలిటీ లోని,సిద్ధాంతి కాలనీలోలోని బీజేవైఎం నాయకులు మేకల ఆనంద్ ముదిరాజ్ కుటుంబ సభ్యులతో కలిసి వారి స్వగృహంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మేకల ఆనంద్ ముదిరాజ్ మాట్లాడుతూ. భారత ప్రధాని నరేంద్ర మోదీ, బిజెపి జాతీయ అధ్యక్షులు శ్రీ జెపి నడ్డా పిలుపు మేరకు ప్రతి బిజెపి నాయకులు, కార్యకర్త ఇంటి పైన జాతీయ జెండా ఎగురవేసి దేశ భక్తిని చాటుకోవాలని,ప్రతి ఒక్కరిని కోరారు.

# సాయి కృష్ణ కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**మనసాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి కాప్రా**







రామంతపూర్ సాయి కృష్ణ కాలనీ 78వ స్వతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని సాయి కృష్ణ కాలనీ రామంతపూర్ లో కాలనీలో జండా దగ్గర సాయి కృష్ణ కాలనీ యూత్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ఎందరో మహానుభావులు త్యాగాలు ఫలితంగానే భారతదేశానికి స్వతంత్రం వచ్చిందన్నారు దేశానికి త్యాగమూర్తులు చేసిన సేవలు త్యాగాలు మార్పులేని అన్నారు ఈ వేడుకల్లో కాలనీవాసులు భారీ ఎత్తున వచ్చారు ఏ వేడుకల్లో కాలనీవాసులు , బోరాడ బాలకృష్ణ ,సుదర్శన్, మోహన్ నాగరాజు, శంకర్ ,టి సాయి, నితిన్, మనీ ఉదయ్, బి సాయి, (సాయి కృష్ణ, కాలనీవాసులు పాల్గొన్నారు)

# అంగన్వాడి టీచర్ కు అరుదైన గౌరవం





**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లాబచ్చన్నపేట మండలంలోనిఆలింపురం గ్రామంలో అంగన్వాడీ కేంద్రం టీచర్ రమ స్థానిక ప్రైమరీ పాఠశాలలో గల అంగన్వాడీ కేంద్ర భవనం ఆవరణంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి అందులో తోటకూర బచ్చలి కూర, పలు రకాల ఆకుకూరలు పండించుతూ పిల్లలకు రసాయన రహిత ,మంచి పోషకాలు ఉన్నటువంటి భోజనాన్ని వండి పిల్లలకి అందిస్తున్నారు,పిల్లలకి ఆటపాటలతో విద్యను బోధిస్తున్నారు,స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని పర్యవేక్షించడానికి వచ్చిన జడ్పీ సీఈవో బచ్చన్నపేట మండలం ఎంపీడీవో కిచెన్ గార్డెన్ ని చూసి అంగన్వాడీ టీచర్ రమను ప్రశంసించారు, స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆలింపూర్ మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ మసూద్ రమ ను సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఆలింపూర్ మాజీ సర్పంచ్ నరెడ్ల బాల్ రెడ్డి, మమ్మద్ నజీర్, పాకాల కర్ణాకర్, మంతపురి రాములు, శాంతయ్య,విద్యాసాగర్, నరసింహులు,విజయలక్ష్మి, గుంశాల్, దాసారం ఉపేందర్, పారుపల్లి సంపత్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణ తార, ఉపాధ్యాయులు నరసమ్మ ,బాలకిషన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బండ నగరం పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం.

### విద్యార్థులకు బహుమతులు అందించిన ఇజ్జగిరి రాములు.



**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండనగరం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పంద్రాగస్టును పురస్కరించుకొని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇజ్జగిరి సిద్దయ్య, గ్రామ పంచాయతీ సెక్రెటరీ భరత్ కిషోలు విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ, దేశ స్వతంత్రాన్ని విద్యార్థులకు



తెలుపుతూ, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని అన్నారు బండ నాగరం కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామాజిక సేవాకర్త ఇజ్జగిరిరాములు, విద్యార్థులకు తన సొంత డబ్బుతో, 40 మంది విద్యార్థులు వేసుకోవడానికి బూట్లు, మరియు ఐడి కార్డ్స్, అలాగే ఆగస్టు 15 పురస్కరించుకొని ఆటల పోటీలు నిర్వహించి,గెలిచిన విద్యార్థులకు, షీల్డ్, అందించి విద్యార్థులకు మనోధైర్యాన్ని నింపారు, స్కూల్ అభివృద్ధి కొరకు గ్రామ ప్రజల సహకారం నా వంతు సహకారం ఉంటుందని అలాగే ప్రతి సంవత్సరం పంద్రాగస్టు, జనవరి 26, రోజున ఆటలు వాడిన విద్యార్థులకు, బహుమతులు ఫ్రీగా అందిస్తానని, తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చల్ల సుధాకర్ రెడ్డి, కవిత రాజనర్సయ్య, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్, బాల లక్ష్మి, మహిళా సంఘం అధ్యక్షురాలు పద్మ, అంగన్వాడీ టీచర్ రజిత, విజయ డైరీ చైర్మన్ పల్లపు రామకృష్ణ, ఆశా వర్కర్ అనిత, కారోబార్ ఏరోజు శ్రీనివాస్, గ్రామ యువకులు, రాపెల్లి జనార్ధన్, ఇజ్జగిరి, నారాయణ, శేఖర్, తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో స్వాతంత్ర్య సమరయోధుల వేష దారుణంలో ఆకట్టుకున్న చిన్నారులు

**మన సాక్షి గొంతుక /ఆగస్టు 15(తెలంగాణ బ్యూరో)**

శంషాబాద్ మున్సిపాలిటీ పలు కాలనిలల్లో నిర్వహించిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో మహనీయుల చిత్రపటాల వద్ద పువ్వులు చల్లి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ.. ఎందరో మహనీయులు చేసిన పోరాటాలు, త్యాగాల ఫలితంగా నేడు మనం స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను పొందగలిగామని అన్నారు. మహనీయుల పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. ఈ సందర్భంగా మహనీయుల వేషధారణలో విద్యార్థులు చిన్నారులు, రాణి రుద్రమదేవిగా మేకల వంశిక,ఛత్రపతి శివాజీ మహారాజ్గా ,,మన్వినాథ్, అల్లూరి సీతారామరాజుగా ,మేకల మణిదీప్,ఇండియన్ ఆర్మీ గా ,,సంహిత, వేషధారణలో, స్వతంత్ర సమరయోధుల వేషధారణలో అందరిని ఆకట్టుకున్నారు.











# రైతులకు అండగా ఉంటాం

### జెండా ఎగరవేసిన చైర్మన్ పల్లపు, రామకృష్ణ.



**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండనాగరం గ్రామంలో పాలకేంద్రం ఆవరణంలో ఏర్పాటు చేసిన, జాతీయ జెండా ఎగరవేసిన, విజయ డైరీ పాల కేంద్రం చైర్మన్ పల్లపు రామకృష్ణ, అనంతరం రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ, రైతులకు ఎల్లవేళలా విజయ డైరీ ఉంటుందని, అన్నారు ఈ కార్యక్రమంలో, డైరెక్టర్లు, నల్ల సత్తిరెడ్డి, బత్తిని రవి, బత్తిని రాజు, ఇజ్జగిరి భాస్కర్, ఇజ్జగిరి బాలలక్ష్మి, మానేపల్లి మల్లయ్య, మానేపల్లి రాజు, టెస్టర్, గౌరారం శ్రీనివాస్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాల లో ఘనంగా

## 78 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**మన సాక్షి గొంతుక, ఆగస్టు 15.**
**(చెన్నూర్)**



చెన్నూర్ మండలం వెంకంపేట గ్రామంలో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో పాల్గొన్న జాడి రాజేందర్ చెన్నూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు : వెంకంపేట గ్రామంలో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలును అనుసరించి అయన మాట్లాడుతూ ఆనాడు సమరయోధుల పోరాటం బలం అమరవీరుల త్యాగఫలం బ్రిటీష్ పాలకులపై తిరుగు లేని విజయం మరియు సామ్రాజ్య వాదుల సంకెళు తెంచు కొని భారత జాతి విముక్తి పొందిన చారిత్రత్మకమైన రోజు మన భారత ప్రజలందరికి అని విద్యార్థులు మీరు బాగా చదువు కొని ఉన్నతమైన శిఖరాలు అధిరోహించాలని కొనియాడారు ఈ యొక్క కార్యక్రమం లో గ్రామశాఖ సెక్రెటరీ చైతన్య, స్కూల్ టీచర్ రాజేష్, తిరుపతి, మరియు గ్రామ ఆశ వర్కర్, మంజుల గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అయిత రాజి రెడ్డి, అయిత రామిరెడ్డి, రాజబాపు గ్రామ పంచాయితీ వర్కర్స్ సంతు, రాజమల్లు, మొండెమ్మ, లచ్చక్క తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఎస్సై కి సన్మానం

**ఆగస్టు 15 మన సాక్షి గొంతుక**
**ఆత్మకూర్ (ఎం)**



మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై కృష్ణయ్య ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల సహాయార్థం ఉచిత బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించడం జరిగింది,ఈ క్యాంపు సక్సెస్ ఫుల్ గా నడిపించినందుకు ఎస్సై కృష్ణయ్యకు మండల కేంద్రానికి చెందిన శివాజీ యూత్ అసోసియేషన్ తరపున ఎస్సై కి సన్మానం చేసిన అనంతరం, శివాజీ యూత్ జనరల్ సెక్రెటరీ మజ్జిగ నరేష్ మాట్లాడుతూ ఎంతోమంది పిల్లల ప్రాణాలు కాపాడేందుకు బ్లడ్ క్యాంప్ నిర్వహించిన పోలీస్ బృందానికి,రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ బ్లడ్ క్యాంప్ ని విజయవంతం చేసినందుకు శివాజీ యూత్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో మొలుగురి రాజు,యాస గోవర్ధన్ రెడ్డి,తొండల అనిల్,బండ శివాజీ,మురారి శెట్టి వెంకటేష్,మాద మధు,ఏఎస్ఐ సైదులు,రైటర్ రామచంద్రు,హెడ్ కానిస్టేబుల్ యాకూబ్ ఖాన్,నరేందర్, ఆంజనేయులు,లక్ష్మణ్,వెంకన్న, హుస్సేన్,ప్రేమలత తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**ఆగస్టు15 మన సాక్షి గొంతుక**

ఆత్మకూర్ (ఎం)మండల కేంద్రంలో గల ఎంపీడీవో, ఎమ్మార్వో కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఎగురవేశారు,అనంతరం జెండా వందనం చేసి ఒకరినొకరు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు,ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాములు నాయక్,ఎమ్మార్వో రవికుమార్,తాజా మాజీ ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలం గౌడ్,తాజా మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ నగేష్, తాజా మాజీ ఎంపీటీసీలు,మండల ప్రజా ప్రతినిధులు,మిత్రపక్ష నాయకులు,తదితరులు పాల్గొన్నారు,

## కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకికి ఓటు వేయద్దు

**- చెన్న సూర్యనారాయణకాంగ్రెస్ పార్టీ చెన్నూర్ టౌన్ ప్రసిడెంట్**

**మన సాక్షి గొంతుక, ఆగస్టు 15. (చెన్నూర్)**



కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకి, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కారెంగుల శ్రావణ్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం లేనప్పటికీ కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడిగా పోటీ చేయడం సమంజసం కాదని అలాంటి వ్యక్తికి ఓటు వేయద్దని చెన్నూర్ పట్టణ అధ్యక్షుడు చెన్న సూర్యనారాయణ అన్నారు. తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఆన్లైన్ ఓటింగ్ ప్రక్రియలో భాగంగా చెన్నూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కారెంగుల శ్రవణ్ పోటీ చేస్తున్నాడు. కారెంగుల శ్రవణ్ కి కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదు కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం కూడా లేదు కాబట్టి యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో కారెంగుల శ్రవణ్ కి ఓటు వెయ్యద్దని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్న సూర్యనారాయణ అన్నారు...కాంగ్రెస్ పార్టీ కి చెందిన అభ్యర్థులకు మాత్రమే ఓటు వెయ్యాలని కోరారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్న సూర్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, చిర్ల సుధాకర్ రెడ్డి, కార్యదర్శి ఖలీల్, చెన్నూరి శ్రీధర్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు ఈర్ల నారాయణ, పాతర్ల నాగరాజు, లింగంపల్లి మహేష్, ఇందాస్, బొడ్డు రాకేష్, అన్వర్, వసిమ్, దాసరి కమలాకర్, సహిర్, సుల్తాన్, కదవండి మహేష్, కుర్మ సత్తయ్య, జక్కుల సత్తయ్య, లీలా, కవిత సుగుణ, పిల్లి మల్లీశ్వరి, జాడి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులను సన్మానించిన బీజేపీ నాయకులు

**మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:**



రాష్ట్ర బిజెపి కిసాన్ మోర్చ ఆదేశానుసారం జనగామ జిల్లా కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో జనగామ మండలం లోని వడ్లకొండ గ్రామంలో వ్యవసాయ క్షేత్రం లో రైతుల సమక్షంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసి రైతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సరికొండ విద్యాసాగర్ రెడ్డి,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్,జిల్లా కార్యదర్శి మార్క ఉపేందర్ గౌడ్,కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి సరికొండ విజయ్ భాస్కర్ రెడ్డి,బిజెపి జనగామ మండలం అధ్యక్షులు లద్దునూరి మహేష్ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శులు నామాల మహేందర్ గౌడ్,బండ శ్రీనివాస్,కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు దండెబోయిన కుమార్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధనకు కృషి చేయాలి

**కార్పొరేటర్ బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్**

**వసంత్ విహార్ పేస్-1 కాలనీలో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**కాలనీ ప్రెసిడెంట్ యెన్నం కిష్ట రెడ్డి**



తెలంగాణ బ్యూరో /మన సాక్షి గొంతుక


బడంగ్ పేట్ మున్సిపాలిటీ లోని వసంత్ విహార్ పేస్-1 కాలనీలో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్ణయించిన కాలనీ ప్రెసిడెంట్ యెన్నం కిష్ట రెడ్డి ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ %ః% బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్,హాజరై మహనీయుల చిత్రపటాల వద్ద పువ్వులు చల్లి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ... ఎందరో మహనీయులు చేసిన పోరాటాలు, త్యాగాల ఫలితంగా నేడు మనం స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను పొందగలిగామని అన్నారు. మహనీయుల పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుంటూ ముందుకు సాగాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు యెన్నం క్రిష్ట రెడ్డి, ప్రధాన కార్యదర్శి వై. భీమ్ రెడ్డి, ఆమడపురం రాజు గౌడ్, శ్రీ హర్ష, శ్రీనివాస్, ఎస్.శ్రీనివాస్ రెడ్డి, సాయిరాం, కొండల్ రెడ్డి, పర్వతాలు, తిరుమలయ్య, శ్రీనివాస్ చారి, వెంకటేష్, రోహిత్, శివ, నాగరాజు తదితరులు,కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

జనగామ హం సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మహమ్మద్ యాకుబ్ పాషా పుట్టినరోజు సందర్భంగా జనగామలోని రైల్వే స్టేషన్,రైల్వే బ్రిడ్జి,బస్టాండ్ ఏరియాల్లోని రోడ్ సైడ్ లో నివసిస్తున్న నిలువ నీడలేని నిరుపేదలకు మరియు గవర్నమెంట్ హాస్పిటల్ ఎమర్జెన్సీ వార్డ్ పేషెంట్లకు ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మహమ్మద్ యాకూబ్ పాషా మాట్లాడుతూ నా పుట్టినరోజు సంధర్భంగా నిరుపేదలకు ఒక పూట ఆకలిని తీర్చడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. అలాగే హం సాత్ ఫౌండేషన్ ద్వారా ఎల్లప్పుడు సేవా కార్యక్రమాలు చేస్తూ ఉంటామని,రాబోయే రోజులలో హం సాత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంకా అద్భుతమైన సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

**జనగామ హం సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు,బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు మహమ్మద్ యాకూబ్ పాషా జన్మదినం సందర్భంగా జనగామ శాసనసభ్యులు గౌరవనీయులు పల్లా రాజేశ్వర్ రెడ్డి నివాసంలో పల్లా ఆశీస్సులు తీసుకోవడానికి వెళ్లగా పల్లా రాజేశ్వర్ రెడ్డి యాకూబ్ పాషా ను శాలువాతో సత్కరించి స్వీట్ తినిపించి ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని,ఎల్లకాలం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

## చంద్ర స్వామి కి రవీంద్ర నాథ్ ఠాగూర్ సేవా పురస్కారం

ఆగస్టు15 మన సాక్షి గొంతుక ఆత్మకూర్ యం మండలం పరిధిలోగల మొరిపిరాల గ్రామానికి చెందిన యన్ కే యస్ (నల్ల కృష్ణ స్వామి) నెట్ వర్క్ ఆఫ్ నాలేడ్జ్ సీకర్స్ ఫౌండేషన్ చైర్మన్ నల్ల చంద్ర స్వామి కి రవీంద్ర నాథ్ సేవ పురస్కారం అందుకున్నారు,




యన్ కే యస్ ఫౌండేషన్ ద్వారా పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్లేట్ల పంపిణీ,క్రీడలలో ప్రతిభ కనభర్చిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతుల ప్రధానం మరియు యన్ కే యస్ ఫౌండేషన్ వివిధ స్వచ్ఛంద సంస్థ లతో కలసి భాగస్వామ్యం గా విద్య హక్కు చట్టాల పై అవగాహణ,రైతుల సమస్యలపై రైతు చట్టాల పై అవగాహనా,యువజన హక్కుల పై అవగాహనా,మహిళా హక్కుల పై అవగాహన కార్యక్రమాలు,సేవాకార్యక్రమాలు చేపడుతున్నందుకు గాను జీసియస్ వల్లూరి ఫౌండేషన్,శ్రీ ప్రగతి ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్ లోని హొటల్ సుప్రభాత్ లో నిర్వహించిన కార్యక్రమం జబర్దస్త్ నటుడు అప్పారావ్,సీని నటుడు పృథ్వి రాజ్,హీరోయిన్ వాన్య ఆగర్వాల్,పోలీస్ అధికారి సీతయ్య ల చేతుల మీదుగా యన్ కే యస్ ఫౌండేషన్ చైర్మన్ నల్ల చంద్ర స్వామి కి అవార్డు అందజేసీ సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నల్ల చంద్ర స్వామి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కళాకారుడు, విద్యావేత్త,మాజీ యస్ యం సీ చైర్మన్ మా సోదరుడు కీ,శే నల్ల కృష్ణ స్వామి స్మారకార్థం ఏర్పాటు చేసిన ఈ ఫౌండేషన్ ద్వారా సమాజానికి ఉపయోగ పడే మరిన్ని విస్తృత కార్యక్రమాలు చెపడుతామని అన్నారు.

# నర్మెట్ట మండలం బిజెపి అధ్యక్షునిగా రంగు మురళి గౌడ్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/నర్మెట్ట :**



నర్మెట్ట మండలం బిజెపి అధ్యక్షునిగా రంగు మురళి గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన మండల అధ్యక్షుడుగా ఎన్నికైన మురళి గౌడ్ మాట్లాడుతూ మన ప్రియతమ నాయకుడు భారత ప్రధాని మోడీ ఆశయాలను,ఆదేశాలను అనుసరిస్తూ ముందుకు వెళుతున్నటువంటి మన నర్మెట మండల కార్యకర్తలకు ముందుగా స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.నర్మెట్ట మండల అధ్యక్షుడుగా నన్ను ఎంపిక చేసిన జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత రెడ్డి కి,జనగామ జిల్లా బిజెపి నాయకులకు,నర్మెట్ట మండల మాజీ అధ్యక్షులు ధారావత్ రాజు కి,మండల నాయకులకు మరియు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటూ నాపైన పూర్తి నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యతను ఇచ్చిన వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని మరియు మీ యొక్క నమ్మకాన్ని, విశ్వాసాన్ని మోడీ ఆశయాలను,బిజెపి ఆదేశాలను అనుసరిస్తూ కార్యకర్తలను మరింత ముందుకు వెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# స్కూలుకు కుర్చీలు బహుకరణ

**మన సాక్షి గొంతుక** /బచ్చన్నపేట మండలం




ఎంపీపీ ఎస్ రామచంద్రపురం పాఠశాలలో హెచ్ఎం నరేంద్ర చారి అధ్యక్షతన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినవి. ఈ వేడుకలలో మాజీ ఎంపిటిసి సిద్దయ్య 10 కుర్చీలను పాఠశాలకుబహుకరించారు .అలాగే దానయ్య,భూపాల్ రెడ్డి మరియు బృందం సభ్యులు 1వ తరగతి విద్యార్థులకు ఎల్లో కలర్ యూనిఫామ్స్ బహుకరించారు. వారికి పాఠశాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా ఏపిసి చైర్మన్ అరుణ, గ్రామ సెక్రటరీ శ్రీనివాస్ , మాజీ ఎంపిటిసి సిద్దయ్య , మాజీ సర్పంచ్ సిపి సుజాత , మాజీ ఎస్ఎంసి చైర్మన్ సుధాకర్ అంగన్వాడీ సునీత, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు పాల్గొని విజయవంతం చేసారు.

జిల్లా వ్యాప్తంగా 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యా సంస్థలు,ప్రైవేట్ కార్యాలయాలు,ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా రెపెపలాడింది. దర్మకంచ మినీ స్టేడియం నందు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకలకు ఆలేరు శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందన్నారు. ధర్మకంచ మినీ స్టేడియంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్,(రెవెన్యూ) రోహిత్ సింగ్,డీసీపీ రాజ మహేంద్ర నాయక్, మునిసిపల్ చైర్ పర్సన్ పోకల జమున,ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి,జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి లతో కలిసి ముఖ్య అతిథిగా ఆలేరు శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని,జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసు కవాతులో పాల్గొని,గౌరవ వందనాన్ని స్వీకరించారు.

## ప్రోటోకాల్ వివాదం.......

జనగామ జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో స్టేజి పైకి ఎక్కుతున్న జనగామ మున్సిపల్ ఛైర్ పర్సన్ పోకల జమున ను ప్రోటోకాల్ లేదంటూ అధికారులు అడ్డుకున్నారు. మునిసిపల్ ఛైర్పర్సన్ పోకల జమునను వేదిక పైకి అనుమతించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కోరిన అనంతరం ఆమెను వేదిక పైకి అనుమతించారు.

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



స్థానిక మినీ స్టేడియం దర్మకంచ లో.....





ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జనగామ ఆధ్వర్యంలో....



ఏబీవీపీ జనగామ శాఖ ఆధ్వర్యంలో......




ప్రభుత్వ జూనియర్ కళాశాల దర్మకంచ నందు ...



విశ్వ బ్రాహ్మణ సంఘం జనగామ ఆధ్వర్యంలో.....



పెంబర్తి కురుమ సంఘం ఆధ్వర్యంలో....

# బచ్చన్నపేట కార్ యూనియన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం**



స్వతంత్ర దినోత్సవ సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రంలో కార్ యూనియన్ అధ్యక్షుడు పిన్న రమేష్ ఆధ్వర్యంలో కారు యూనియన్ సభ్యులు పాల్గొనగా అధ్యక్షుడు పిన్న రమేష్ జాతీయ జెండాను ఎగరేశారు. ఈ సందర్భంగా భాస్కర్, సందీప్ గౌడ్, జావిద్, రాజేష్, రాములు, ప్రశాంత్, చింటూ, వినయ్ ,రవి, కరుణాకర్, మోహన్ ,ఆటో రాజు, నాగేష్ తదితరులు పాల్గొన్నారు

## పిఎసిఎస్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ



బచ్చన్నపేట మండలం కేంద్రంలో పిఎసిఎస్ కార్యాలయం వద్ద 78 వ జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ ఆవిష్కరణ చేసారు. కార్యక్రమంలో వైస్ చేర్మైన్ రాధా, డైరెక్టర్లు వేముల లక్ష్మణ్ గౌడ్, బాలచేందర్, రాములు ,శ్రీనివాస్, ప్రభాకర్ ,శ్రీనివాస్ ,భాస్కర్, సీఈఓ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం**





బచ్చన్నపేట మండల వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి బచ్చన్నపేట మండల కేంద్రంలోకాంగ్రెస్ పార్టీ ఆఫీస్ , గోపాల్ నగర్ చౌరస్తా ,బచ్చన్నపేట చౌరస్తా, ఇండియన్ ఆల్ పెట్రోల్ బంక్ వద్ద, జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బచ్చన్నపేట మండల ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బ్రిటీష బానిస సంకెళ్లు తెంచి%ో% స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్న ఈ రోజు మనందరికీ పర్వదినం. మన దేశ అస్థిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని మువ్వన్నెల జెండాగా సగర్వంగా ఎగరేసిన ఈ రోజు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజని తెలిపారు.ప్రజానీకానికి స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని,రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా అడుగులు వేయడం జరుగుతుబడింది,ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటిలలో భాగంగా మహా లక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం,మరియు ఆరోగ్య శ్రీ పరిధి 10 లక్షలకు పెంపు,గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,500లకే గ్యాస్ సిలిండర్,పెద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు వంటి హామీలను అమలు చేయడం జరిగిందని,రైతులకు రెండు లక్షల రూపాయల రుణాలను మాఫీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు మొదటి విడతలో 1 లక్ష రూపాయలు,రెండో విడతలో 1లక్ష,50 వేల రూపాయలను మఫి చేయడం జరిగిందని,నకిలీ విత్తనాలు, ఎరువులు సరఫరా అరికట్టే విధంగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని,విద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేయడం జరిగిందనీ,గురుకులాల్లో విధ్యార్థులకు మౌలిక వసతుల కల్పనతో పాటు నాణ్యమైన బోజనాన్ని అందించడం జరుగుతుందని,రాష్ట్ర ప్రభుత్వం పెద ప్రజల సంక్షేమానికి, అన్ని రంగాల అభివృద్ధికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, జంగిటి విద్యనాథ్, మహాత్మ చారి, జిల్లా సందీప్, బాలకిషన్ గౌడ్, పిన్నింటి నారాయణరెడ్డి, దాచేపల్లి నర్సింగరావు, జ్యోతి భాస్కర్, దిడిగా రమేష్, దాచేపల్లి రాజయ్య, అల్వాల రమేష్, దేవరకొండ రమేష్, గణపురం నాగేష్, వల్లాల సత్యనారాయణ, గంగరబోయిన మహేందర్ ,పర్వతం యాదగిరి, చింతల కర్ణాకర్ , మహిళ నాయకురాలు నీల కృష్ణవేణి ,వేణు వందన, గుర్రపు బాలమణి తదితరులు పాల్గొన్నారు.



# స్కూలుకు ఫర్నిచర్ అందజేత

**మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పడమటి కేశపూర్ గ్రామంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు కానుకగా ఫర్నిచర్ ను సామాజికవేత్త కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిటి విద్యనాథ్ అందించారు. ప్రధానోపాధ్యాయులు ఎల్లారెడ్డి అడిగిన వెంటనే ఫర్నిచర్ అందించినందుకు జంగిటి విద్యనాథ్ కు ప్రత్యేక ధన్యవాదాలు అని తెలియజేశారు. ఈ సందర్భంగా దాత జంగిటి విద్యనాథ్ ను శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల సంతోష్ రెడ్డి , జంగిటి రమేష్, కాగిత వినయ్, బండారి ,భాస్కర్, కొమ్ము శ్రీధర్ , స్కూల్ చైర్మన్ రామ్ చారి, బాల నరసింహ, నాగరాజ్, ఎర్రోళ్ల రాజు యాదవ్, పాల్గొన్నారు



సీనియర్ జర్నలిస్ట్ సుప్రీమ్ జన్మదిన వేడుకల్లో భాగంగా శాలువ లతో సన్మానించిన బచ్చన్నపేట ప్రెస్ క్లబ్ ( రిజిస్ట్రేషన్ నెంబర్ 272/2023)అధ్యక్షుడు జంగిలి సాయిబాబా, జనగామ ఎలక్ట్రాన్ మీడియా అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు చింతల మధు కృష్ణ, సిరిపాటి అరుణ్ కుమార్